జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
భద్రాద్రి కొత్తగూడెం
శుక్రవారం | 2 | జనవరి | 2026 • పేజీలు : 3



# గరిమెళ్ళ పాడు హెచ్ ఎన్ టి సి ను సందర్శించిన జిల్లా కలెక్టర్



**కొత్తగూడెం కలెక్టరేట్, జనవరి 1, ప్రజాజ్యోతి**: చుంచుపల్లి మండల పరిధిలోని గరిమెళ్ళ పాడు గ్రామంలో గల హెచ్ ఎన్ టి సి నర్సరీను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ గురువారం సందర్శించారు, ఈ సందర్భంగా కలెక్టర్ సుమారు 72 ఎకరాల్లో విస్తరించి ఉన్న గరిమెళ్ళపాడు హెచ్ ఎన్ టి సి నర్సరీని , గతంలో

మిగతా 2 లో...

- మన ఆనందం కాదు, ప్రాణాల ప్రమాదం!
- చైనా మాంజా వల్ల ప్రతి సంవత్సరం అనేక ప్రాణాలు కోల్పోతున్నాం
- పిల్లలు, పక్షులు, బైక్ ప్రయాణికులు – ఎవ్వరూ సురక్షితం కాదు
- గాజుతో పూసిన దారం మారణా యుధంగా మారింది
- ప్రకృతి మీద చైనా మాంజా చేస్తున్న నిశ్శబ్ద దాడి
- ఇది ఆట కాదు – ఇది ప్రాణాంతక ప్రమాదం
- చట్ట విరుద్ధమైన మాంజాను ఇప్పుడే ఆపుదాం
- మన ఉత్సవాలు, మరణాలకు కారణం కాకూడదు



# చైనా మాంజా... వద్దు మచ్చా ...



**కొత్తగూడెం, జనవరి 1(ప్రజాజ్యోతి):** పతంగులు అంటే చిన్న పిల్లలకు చాలా సరదాగా పోటీలు పడుతూ గాలిలో పతంగులు ఎగరవేస్తారు. రాబోయే సంక్రాంతి పండుగకు పతంగులు ప్రత్యేక ఆకర్షణ ఉంటాయి. ఇప్పటివరకు బాగానే ఉంది కానీ దేశీయంగా తయారయ్యే దారాలను వాడటం వల్ల ఎలాంటి ప్రమాదాలు ఉండవు...

2 లో...



# రోడ్డు భద్రత... ప్రతి ఒక్కరి బాధ్యత

- రోడ్డు భద్రతపై విస్తృత ప్రచారం చేపట్టాలి
- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**కొత్తగూడెం కలెక్టరేట్, జనవరి 1, ప్రజా జ్యోతి:** జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకుని జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో ముద్రించిన రోడ్డు భద్రతకు సంబంధించిన పోస్టర్లు, ఫ్లెక్సీలను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ గురువారం ఐడీఓసి కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను నివారించాలంటే రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాల్సిన అవసరం ఉందన్నారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను పటిష్టంగా పాటించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, వాహనాల్లో ప్రయాణించే ప్రతి ఒక్కరూ సీట్ బెల్ట్ వినియోగించాలని సూచించారు. అదేవిధంగా మద్యం సేవించి వాహనాలు నడపరాదనే అంశంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా

మిగతా 2 లో...

## గండుగులపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో

# శుభాకాంక్షల వెల్లువ

### ఎమ్మెల్యే జారె ఆదినారాయణకు శుభాకాంక్షలు తెలిపిన ప్రజాప్రతినిధులు



**దమ్మపేట, జనవరి 01 (ప్రజాజ్యోతి):** నూతన సంవత్సరం సందర్భంగా గండుగులపల్లిలోని ఎమ్మెల్యే జారె క్యాంప్ కార్యాలయంలో శుభాకాంక్షల కార్యక్రమం ఘనంగా జరిగింది. నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కొత్త ఏడాదికి స్వాగతం పలుకుతూ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ సర్పంచులు, పార్టీ కార్యకర్తలు, ఉదయం నుంచే క్యాంప్ కార్యాలయానికి తరలివచ్చిన

మిగతా 2 లో...

# అన్ని శాఖల అధికారులు సిబ్బంది, గిరిజన సంక్షేమం కోసం కృషి చేయాలి

### భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాహుల్ వెల్లడి



**భద్రాచలం, జనవరి 1,ప్రజాజ్యోతి :**2025 సంవత్సరానికి వీడ్కోలు పలికి 2026వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన మనం అన్ని శాఖల అధికారులు సిబ్బంది గిరిజన సంక్షేమం కొరకు ప్రత్యేక దృష్టి సారించి వారి అభివృద్ధికి కృషి చేయాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. గురువారం నాడు నూతన సంవత్సరం సందర్భంగా తన చాంబర్లో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి శాలువాలతో సత్కరించి పూల బొకేలు అందించారు. ఈ సందర్భంగా పీవో రాల్ వారికి కొన్ని సూచనలు ఇస్తూ గిరిజన గ్రామాలలోని గిరిజన కుటుంబాలకు ఎక్కువ శాతం విద్యా వైద్యం ఇతర మౌలిక వసతుల పరంగా ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ఉపాధ్యాయులు గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధి కొరకు ప్రత్యేక ప్రణాళికల

మిగతా 2 లో...

## రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత



(మొదటి పేజీ తరువాయి... )

జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, ప్రధాన కూడళ్లలో రోడ్డు భద్రతా సందేశాలతో కూడిన బ్యానర్లు, పోస్టర్లు, ఫ్లెక్సీలను ప్రదర్శిస్తూ సమర్థవంతమైన అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి వి వెంకటరమణ, జిల్లా ఆర్టీఏ అధికారి జోషి, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు మనోహర్, వెంకట పుల్లయ్య, రవాణా శాఖకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గరిమెళ్ళపాడు హెచ్ ఎన్ టి సి ను సందర్శించిన జిల్లా కలెక్టర్





(మొదటి పేజీ తరువాయి... )

ఉన్న పాత భవనాలను ఒక్కొక్కటిగా పరిశీలించారు. అదేవిధంగా ప్రస్తుతం నర్సరీలో ఉన్న మొక్కలు, గతంలో ఉన్న మొక్కలు, వివిధ విభాగాలు తదితర ప్రతి ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో మాట్లాడి, హార్టికల్చర్ సిబ్బంది రాజారామ్ నుండి పూర్తి వివరాలు తెలుసుకున్నారు. తదనుగుణంగా గతంలో నర్సరీ ఏ విధంగా ఉండేదో, ప్రస్తుతం పరిస్థితి ఎలా ఉందో సమీక్షించి, మళ్లీ పూర్వ వైభవాన్ని తీసుకురావడానికి అవసరమైన చర్యలపై ప్రణాళికలు రూపొందించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఒకప్పటిలాగా మళ్లీ పూర్వ వైభవం తీర్చిదిద్దేలా చర్యలు తీసుకునేలా సంబంధిత అధికారులతో చర్చించి ప్రణాళికలు రూపొందిస్తామని ఈ సందర్భంగా తెలిపారు

## కోడిపందాల స్థావరాలపై పోలీసుల దాడులు

**ములకలపల్లి, జనవరి 01, ప్రజాజ్యోతి:** రెండు వేరువేరు ప్రదేశాలలో రహస్యంగా నిర్వహిస్తున్న కోడిపందాల స్థావరాలపై ఆదివారం ములకలపల్లి పోలీసులు దాడులు నిర్వహించి 11 మంది పందెం రాయుళ్లను అదుపులోకి తీసుకున్నారు. స్థానిక ఎస్సై మధుప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలో పాత గుండాలపాడు పంచాయతీ చలమన్ననగర్, కమలాపురం పంచాయతీ చలమన్ననగర్ గ్రామాల శివారులో కోడి పందాలు నిర్వహిస్తున్నారని సమాచారం మేరకు దాడులు నిర్వహించి 11 మందిని అదుపులోకి తీసుకోవడంతో పాటు 19 వేలు రూపాయల నగదును నగదు మూడు ద్విచక్రవాహనాలు 6 సెల్ ఫోన్లు 10 పందెం కోడి పుంజులు స్వాధీనపరచుకొని కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. మండలంలో ఎవరైనా కోడి పందాలు స్థావరాలు, పేకాట స్థావరాలు నిర్వహిస్తే చట్ట ప్రకారం వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై హెచ్చరించారు.

# చైనా మాంజా... వద్దు మచ్చా

**కొత్తగూడెం, జనవరి 1(ప్రజాజ్యోతి):** పతంగులు అంటే చిన్నపిల్లలకు చాలా సరదాగా పోటీలు పడుతూ గాలిలో పతంగులు ఎగరవేస్తారు. రాబోయే సంక్రాంతి పండుగకు పతంగులు ప్రత్యేక ఆకర్షణ ఉంటాయి. ఇప్పటివరకు బాగానే ఉంది కానీ దేశీయంగా తయారయ్యే దారాలను వాడటం వల్ల ఎలాంటి ప్రమాదాలు ఉండవు,



**చైనా మాంజా వల్ల పెరుగుతున్న ప్రమాదాలు**

చైనా మాంజా వాడకం ప్రజల ప్రాణాలకు తీవ్ర ముప్పుగా మారుతోంది. పండుగలు, సెలవుల సమయంలో ఈ మాంజా కారణంగా అనేక ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ముఖ్యంగా ద్విచక్ర వాహనాలపై ప్రయాణిస్తున్నవారు తీవ్ర గాయాలపాలవుతున్నారు.ఇటీవల పలు ప్రాంతాల్లో బైక్ పైవెళ్తున్నవారి మెడలు, చేతులు, ముఖాలు చైనా మాంజా వల్ల కోసుకుపోయిన ఘటనలు నమోదయ్యాయి. కొందరు తీవ్ర రక్తస్రావంతో ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. వైద్యుల ప్రకారం, ఈ గాయాలు ప్రాణాంతకంగా మారే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. చైనా మాంజా పక్షులకు కూడా మృత్యుపాశంగా మారింది. చెట్లకు, విద్యుత్ స్తంభాలకు చిక్కుకున్న దారాల వల్ల పక్షుల రెక్కలు కోసుకుపోయి ఎగరలేక చనిపోతున్నాయి. జంతు ప్రేమికులు, పర్యావరణ కార్యకర్తలు దీనిపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇది నైలాన్ మరియు రసాయనాలతో తయారవడం వల్ల త్వరగా కరుగదు. ఫలితంగా చెట్లు, నేల, నీటిలో కాలుష్యం ఏర్పడుతూ పర్యావరణానికి తీవ్ర నష్టం జరుగుతోందని నిపుణులు చెబుతున్నారు.చైనా మాంజా తయారీ, విక్రయం, వినియోగం చట్టవిరుద్ధమని పోలీసులు స్పష్టం చేశారు. దీనిని ఉపయోగించినా లేదా విక్రయించినా జైలు శిక్షతో పాటు భారీ జరిమానా విధిస్తామని హెచ్చరిస్తున్నారు. ప్రజలు చైనా మాంజాను పూర్తిగా వదిలేసి, పత్తి దారంతో తయారైన సురక్షిత మాంజాను మాత్రమే వినియోగించాలని అధికారులు, స్వచ్ఛంద సంస్థలు కోరుతున్నాయి. మన ఆనందం కోసం మరొకరి ప్రాణాలు ప్రమాదంలో పడకూడదని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

## అన్ని శాఖల అధికారులు సిబ్బంది గిరిజన సంక్షేమం కోసం కృషి చేయాలి

(మొదటి పేజీ తరువాయి... )

రూపొందించుకోవాలని, వైద్యాధికారులు వైద్యం పరంగా తప్పనిసరిగా గిరిజనులకు మంచి సేవలు అందించాలని, ఐటీడీఏ మరియు రెవెన్యూ, గిరిజన సంఘాల ప్రతినిధులు గిరిజన గ్రామాలలోని మౌలిక వసతుల కల్పనకు అధికారులకు సహాయ సహకారాలు అందించాలని ఆయన అన్నారు.అనంతరం డిడి ట్రైబల్ వెల్ఫేర్, ఆర్ సి ఓ గురుకులం, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్, ఏడీఎం హెచ్వో, మొబైల్ కోర్టు, పిఎంఆర్సి, గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు మెంబర్లు, సిబ్బంది, టీఎన్జీవో అధికారులు, రెవెన్యూ అధికారులు, టస్రా యూనియన్ అధికారులు, ఎం ఎస్ ఎం ఈ యూనిట్ మహిళలు, ఐటీడీఏ వివిధ విభాగాల అధికారులు సిబ్బంది నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం టీఎన్జీవో మరియు ఉపాధ్యాయుల 2026 సంవత్సరం క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్, ఆర్సిఓ గురుకులం అరుణకుమారి, డిఎం హెచ్వో తుకారం నాయక్, భద్రాచలం సర్పంచ్ పూణెం కృష్ణ దొర, బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ వీరు నాయక్, మేనేజర్ ఆదినారాయణ, తాసిల్దార్ లో, ఎం ఎస్ ఎం ఈ యూనిట్ మహిళలు, జిపిఈఓ శ్రీనివాస్ ఐ టి డి ఏ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు వివాహ ప్రోత్సాహక బహుమతి

- ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ దరఖాస్తుల స్వీకరణ
- జిల్లా సంక్షేమ అధికారిని స్వర్ణలత లినేనా

**కొత్తగూడెం కలెక్టరేట్, జనవరి1, ప్రజా జ్యోతి:**జిల్లాలో దివ్యాంగులు దివ్యాంగులు లేదా దివ్యాంగులను సకలాంగులు వివాహం చేసుకున్నట్లయితే రాష్ట్ర ప్రభుత్వం వివాహ ప్రోత్సాహక బహుమతి లక్ష రూపాయలు పొందవచ్చని, వివాహం జరిగిన సంవత్సరం లోపు http:tgepass.cgg.gov.in వెబ్సైటులో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారిని స్వర్ణలత లెనినా గురువారం తెలిపారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో దివ్యాంగులను సకలాంగులు వివాహం చేసుకున్నట్లయితే ఈ పథకం వర్తించదని, ప్రస్తుతం దివ్యాంగులను దివ్యాంగులు వివాహం చేసుకున్న ఈ పథకం వర్తిస్తుందన్నారు, ప్రీ మెట్రిక్ స్కాలర్షిప్ కొరకు 1 నుండి 10 వ తరగతి చదువుకునే దివ్యాంగ విద్యార్థులు , ఇంటర్మీడియట్ ఆపై ఉన్నత చదువులు చదివే విద్యార్థులకు పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ కొరకు అర్హులైన వారు tgepass.cgg.gov.in ఆన్లైన్లో దరఖాస్తు చేసుకొని సంబంధిత ధ్రువపత్రాలు జిల్లా సంక్షేమ కార్యాలయం ఐ.డి.ఓ.సి.(కలెక్టరేట్) నందు అందించాలన్నారు, ఇతరుల వివరాలకు 6301981960, 8331006010 నంబర్లను సంప్రదించగలరు.

## గండుగులపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శుభాకాంక్షల వెల్లువ







(మొదటి పేజీ తరువాయి... )

నాయకులు ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాలతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఉదయం నుంచే ప్రారంభమైన శుభాకాంక్షల కార్యక్రమం రోజంతా కొనసాగింది. క్యాంప్ కార్యాలయానికి వచ్చిన ప్రతి ఒక్కరినీ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆత్మీయంగా స్వాగతిస్తూ శుభాకాంక్షలు స్వీకరించారు.గత ఏడాది నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలుపై నాయకులు ప్రశంసలు కురిపించారు. గ్రామీణాభివృద్ధి, త్రాగునీటి సమస్యల పరిష్కారం, రహదారులు, విద్య, వైద్య రంగాల్లో ఎమ్మెల్యే చేసిన కృషి ప్రజలకు మేలు చేకూర్చిందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల నమ్మకం, పార్టీ శ్రేణులు, అధికార యంత్రాంగం సమన్వయంతోనే అభివృద్ధి సాధ్యమవుతోందని పేర్కొంటూ, కొత్త సంవత్సరంలో ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తామని స్పష్టం చేశారు.

# దమ్మపేట పంచాయతీ పాలకవర్గం ఆద్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు

- ముగ్గులు చెరిపిన ఘటనపై కఠిన చర్యలు తప్పవు: సర్పంచ్ రమాదేవి







**దమ్మపేట, జనవరి 01 (ప్రజాజ్యోతి):** నూతన సంవత్సరం 2026 సందర్భంగా దమ్మపేట పట్టణ ప్రజలకు సర్పంచ్ పగడాల రమాదేవి–రాంబాబు, ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావుతో పాటు వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, ఉయ్యాల లక్ష్మీనారాయణ, బత్తుల సాయి, ధర్మసోతు పద్మ, పసుమర్తి కుసుమాంబ, రూపా రాంబాబు, చిన్నశెట్టి నాగలక్ష్మి, దాసరోజు సరిత, చాట్ల శ్రీనివాసరావు, దారా రమేష్ లు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకుల సమక్షంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ రమాదేవి పట్టణ ప్రధాన రహదారిలో డ్రైనేజ్ పక్కన మంచి నీటి పైపు లీకేజీ కారణంగా నీరు వృథాగా పోతున్న ప్రాంతాన్ని పరిశీలించి, వెంటనే సమస్యను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పట్టణంలోని 2, 3, 4 వార్డులలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మద్దతుదారుల ఇండ్ల ముందు నూతన సంవత్సరం సందర్భంగా వేసిన రంగులను గుర్తు తెలియని వ్యక్తులు చెరిపివేయడం పట్ల పాలకవర్గం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. బాధిత కుటుంబాలను పరామర్శించిన నాయకులు, ఇలాంటి వికృత చేష్టలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం బంజారా కాలనీ, అర్బన్ కాలనీలలోని చర్చిలను సందర్శించిన పాలకవర్గ సభ్యులను దేవయ్య పాస్టర్, సహచరులు సన్మానించారు. ఈ సందర్భంగా వృద్ధులకు చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.

# మారుమూల ప్రాంతాల్లో రెడ్ క్రాస్ సేవలు ఎంతో విలువైనవి

- కలెక్టరు చేతుల మీదుగా రగ్గులు, డ్రస్ మెటీరియల్స్ పంపిణీ ప్రారంభం



**భద్రాచలం, జనవరి 1,ప్రజాజ్యోతి :** ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మారుమూల గిరిజన ప్రాంతాల్లో రెడ్ క్రాస్ సంస్థ అందిస్తున్న సేవలు ఎంతో విలువైనవి అని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పేర్కొన్నారు. భద్రాచలం డివిజన్ లోని మారుమూల ప్రాంతాల్లో రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో చేపట్టిన రగ్గులు, డ్రస్ మెటీరియల్స్ పంపిణీ కార్యక్రమాన్ని గురువారం కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అనేక ఏళ్లుగా రెడ్ క్రాస్ గిరిజన గ్రామాల్లో సేవలందిస్తూ తమ దాతృత్వాన్ని చాటుతుందని, వైద్యశిబిరాలు, కంటి ఆపరేషన్లు, పేద విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ , వరదల సమయంలో ఆహారం, నిత్యవసరాల పంపిణీ వంటి సేవలందిస్తోందని పేర్కొన్నారు. అనంతరం రూ. 10 లక్షలు విలువ చేసే 250 టార్పాలిన్లు, 700 మందికి డ్రస్ మెటీరియల్స్ పంపిణీని రెడ్ క్రాస్ జిల్లా కోఆర్డినేటరు డాక్టర్ ఎస్ఎల్ కాంతారావుతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డా ఎస్. ఎల్ .కాంతారావు, వై.సూర్యనారాయణ, జి. రాజారెడ్డి, డావి. కామేశ్వరరావు, ప్రొఫెసర్ .పి.పద్మ, ఆరుద్ర సత్యనారాయణ, ఆదినారాయణ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# 2025లో భద్రాద్రి రామయ్యను దర్శించుకున్న 25.97 లక్షల మంది

- డిసెంబర్ నెలలో 2.69 లక్షల మంది భక్తుల దర్శనం

**భద్రాచలం, జనవరి 1,ప్రజాజ్యోతి :** భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని 2025 సంవత్సరంలో మొత్తం 25,97,458 మంది భక్తులు దర్శించుకున్నట్లు దేవస్థానం వర్గాలు పేర్కొంటున్నాయి. ముఖ్యంగా ముక్కోటి, శ్రీరామనవమి సమయంలో అధిక సంఖ్యలో భక్తులు రాగా, ప్రభుత్వ సెలవులు, పాపికొండల పర్యాటకంకు అధిక సంఖ్యలో భక్తులు వస్తుండటంతో భక్తుల రద్దీ క్రమేపి పెరుగుతోంది. అలాగే 2025 డిసెంబరు నెలలో 2.69 లక్షల మంది భక్తులు దర్శించుకున్నారు. కాగా 2024లో మాత్రం స్వామి వారిని 23,74,215 మంది దర్శించుకున్నారు.

# చర్చిలలో ప్రత్యేక ప్రార్ధనలు

- పలు చర్చిలకు కేక్ లు అందజేత
- పాల్గొన్న సర్పంచ్ పూజారి సామ్రాజ్యం
- ఉపసర్పంచ్ కాపుల కృష్ణార్జునరావు





**చర్ల, జనవరి 01(ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో గురువారం చర్ల మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ పూజారి సామ్రాజ్యం, ఉప సర్పంచ్ కాపుల కృష్ణార్జున్ రావుల ఆద్వర్యంలో పంచాయతీ పరిధిలోని బస్టాండ్ రోడ్ నందుగల బైబిల్ మిషన్ చర్చి, లక్ష్మికాలనిలతో పాటు లూదరన్ చర్చి, సమృద్ధి జీవమందిరం, ఎబినేజర్ చర్చి, ఏసుప్రభు ప్రార్ధనా మందిరం, బిలీవర్స్ చర్చి, ఏసుప్రభు ప్రార్ధనా మందిరం, లెనిన్ కాలనీ చర్చిలలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఫాస్టర్లు ఏసు జీవం, ఆనందరాజు, యోహాన్, మీసాల లక్ష్మణ్, మేకల ప్రభుదాస్, జాషువా, పూజారి లక్ష్మినారాయణలు సర్పంచ్, ఉపసర్పంచ్, పాలకవర్గ సభ్యులను దీవించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పూజారి సామ్రాజ్యం, ఉప సర్పంచ్ కాపుల కృష్ణార్జున్ రావు లు క్రిస్మస్, జనవరి 1 సందర్భంగా క్రిస్టియన్ లకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయా చర్చిలకు పది, ఐదు కేజీల కేక్ లను అందచేసి ఫాస్టర్ల సమక్షంలో కేక్ లను కట్ చేసారు. అనంతరం ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి ఫాస్టర్ల ఆశీర్వాదం తీసుకున్నారు. పంచాయతీల పాలన సజావుగా సాగి అభివృద్ధి దిశగా పయనించాలని ఏసుక్రీస్తును వేడుకున్నారు. ఎటువంటి ఆటంకాలు కలగకుండా న్యాయ పాలనతో ప్రజలకు మేలు జరగాలని ప్రార్థించారు. తమకు ఓటువేసి గెలిపించిన ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయా చర్చిల ఫాస్టర్లు సర్పంచ్, ఉపసర్పంచ్ లను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు పాసిగంటి సంధ్య, కట్టం కన్నారావు, కుక్కడపు రాజేశ్వరి, కేసరి నవీన, కల్లూరి మహేంద్ర, వేల్పుల శివకృష్ణ, మచ్చ రాణి, యాలం రమేష్, ముత్యాల శివప్రసాద్, పలక పుష్పావతి, వరదల వరలక్ష్మి, పొడుపుకంటి సమ్మక్క, గుండేపూడి భాస్కరరావు, సింగా సంతోష్, కట్టం స్పందన లతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు వల్లి శ్రీకాంత్, ఆలం శివ, మహేష్, పండు, శీలం సాగర్, కొర్ల మోహన్ రావు పాల్గొన్నారు.

# జిల్లాలో పూర్తయిన కుష్టు వ్యాధుల గుర్తింపు సర్వే



**కొత్తగూడెం కలెక్టరేట్, జనవరి 1,ప్రజా జ్యోతి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కుష్టువ్యాధిగ్రస్తుల గుర్తింపు సర్వే పూర్తయినట్లుగా డిఎంహెచ్ఓ డాక్టర్ తూకారాం రాథోడ్ గురువారం తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 18 నుంచి 31 వరకు జరిగిన ఇంటింటి సర్వే కార్యక్రమంలో 1436 టిమ్లు పాల్గొని 247693 ఇండ్లను సందర్శించి ,8,89,635 మంది వ్యక్తులను, జిల్లాలో ప్రతి ఇంటిలోని వ్యక్తులను క్షుణ్ణంగా పరిశీలించి 1708 మంది కుష్ఠ అనుమానితులుగా గుర్తించడం జరిగింది. వీరిని ఈ నెల నుండి ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న వైద్యులు ,ఉప కేంద్రాలలో డీపీఎంఓలు నిర్ధారణ చేయడం జరుగుతుందని తెలిపారు, ఇప్పటివరకు వచ్చిన అనుమానిత కేసులలో నలుగురిని కుష్టు వ్యాధిగ్రస్తులు గా నిర్ధారించి ముందులు ఇవ్వడం జరిగిందని ,సమాసమాజంలో ఎవరికైనా శరీరంపై రాగి వర్ణంలో లేదా పాలిపోయిన మచ్చలు ఉండి తిమ్మిరిగా గిచ్చిన నొప్పి లేవకుండా ఉన్నటువంటి మచ్చలుగా గుర్తించినట్లయితే వారు తక్షణమే దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సంప్రదించి అది కుష్టు వ్యాధియా కాదా అని నిర్ధారించుకోవాలని తెలియజేశారు ,వ్యాధి ప్రాథమిక దశలో గుర్తించి మందులు వాడినట్లయితే వ్యాధిని పూర్తిగా నివారించవచ్చు అన్నారు, అంగవైకల్యాలకు దారి తీ యకుండా చర్యలు తీసుకోవచ్చని , సమాజంలో ఇంకాకుష్టు వ్యాధిపై అనుమానాలు అపోహలు కలంకాలు ఉన్నాయి కాబట్టి , వ్యాధి సోకిన వారు ఇంకా గో ప్యంగా ఉండి సమాజంలో వ్యాధిని వ్యాపింప చేస్తున్నారని తెలిపారు ,ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డా. బి.పుల్లా రెడ్డి, పిజియోతెరపిస్టు జి. భద్రు , మోహన్ డి.పి.యం ఓ లు పాల్గొన్నారు.

# ట్రాన్స్ జెండర్ పర్సన్స్ స్వయం ఉపాధి పథకం క్రింద సబ్సిడీ రుణాల దరఖాస్తుల స్వీకరణ



**కొత్తగూడెం కలెక్టరేట్, జనవరి 1, ప్రజా జ్యోతి:** జిల్లాలోని ట్రాన్స్ జెండర్స్ కి ఆర్థిక పునరావాస పథకం కింద ఒక్కొక్క యూనిట్ కి రూ 75,000/- చొప్పున మొత్తం 8 యూనిట్ లకు 100% సబ్సిడీ రుణాల కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత లేనినా గురువారం తెలిపారు. కావున జిల్లాలోని అర్హులైన ట్రాన్స్ జెండర్స్ పర్సన్స్ wdsc.telangana.gov.in వెబ్ సైట్ నుండి దరఖాస్తు ఫారం డౌన్ లోడ్ చేసుకొని సంబంధిత అన్ని ధృవ పత్రాలతో దరఖాస్తునీ కింద తెలిపిన ధ్రువపత్రాలతో ఈ నెల 13 వ తారీఖు లోపు జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం, మహిళలు, పిల్లలు, ది వ్యాంగుల వయోవృద్ధుల, ,ట్రాన్స్ జెండర్స్ శాఖ, కలెక్టరేట్ కాంప్లెక్స్ , రూమ్ నెంబర్ జి 1 నందు సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత లేనినా తెలిపారు, పూర్తి వివరాలకు 6301981960, 8331006010 నంబర్లను సంప్రదించాలని కోరారు, అదేవిధంగా దరఖాస్తుదారులు ఈ క్రింది విధంగా ఆధారాలు ఉండాలని కోరారు, ఇందులో భాగంగా

**అర్హతలు:** 1. సదరు ట్రాన్స్ జెండర్ వ్యక్తికి సంబంధిత కలెక్టర్ , జిల్లా మేజిస్ట్రేట్ జారీ చేసిన గుర్తింపు పత్రం , గుర్తింపు కార్డు ఉండాలని, 2. వయస్సు 18 నుండి 55 సంవత్సరాల మధ్య ఉండాలని, 3. వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాలలో రూ.1.50 లక్షలు , పట్టణ ప్రాంతాలలో రూ.2.00 లక్షలకు మించ కూడదు అన్నారు, 4. అభ్యర్థులు గత (5) సంవత్సరాలలో వికలాంగుల సంక్షేమ శాఖ నుండి గానీ, మరే ఇతర శాఖ నుండి గానీ లేదా ఏదైనా ప్రభుత్వ సంస్థ నుండి గానీ సబ్సిడీని పొంది ఉండరాదని, 5. ఒక కుటుంబానికి (5) సంవత్సరాలలో కేవలం ఒక స్వయం ఉపాధి పథకానికి మాత్రమే పరిమితం చేయబడుతుందన్నారు, 6. ఈ పథకాన్ని పొందిన లబ్దిదారులు తదుపరి (5) సంవత్సరాల వరకు అటువంటి పథకం కింద ఏ ప్రయోజనానికి అర్హులు కారని, 7. సాంకేతిక అర్హతలు ఉన్న /లేదా సంబంధిత కార్యకలాపంలో గణనీయమైన అనుభవం ఉన్న అభ్యర్థులకు ప్రాధాన్యత ఉంటుందన్నారు, 8. ఏదైనా యూనిట్ కోసం శిక్షణ పొందిన అభ్యర్థికి ప్రాధాన్యత ఇవ్వబడుతుందని, 9. విద్యార్హత పత్రములు ఏవైనా (02) పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు ఉండాలన్నారు.